# కార్తీక దీపం

రచన:
'మాస్టర్ రవి'

పరువం పొంగే వయసులో, పగ్గాల్లేని కోరికల శారికల్లా పరిగెత్తే పదహారేళ్ళ పడుచు పిల్లలా, చిలిపిగా, చురుకుచూపులతో, వడివడిగా పోతోన్న ఋషికుల్యా నదిలో ఓఢ్ర వనితలు వదిలిన కార్తీకదీపాలు మదిరాపానంతో మత్తెక్కిన అప్సరస స్తనద్వయంలా వూగుతూపోతున్నాయి. అవి ఎక్కడ యే గట్టుకుతగిలి ఢీకొట్టుకొని తిరగబడతాయోనని నాలో భయం మాటిమాటికి కలగసాగింది.

అవి బోల్తాకొడితే, మధ్య నాకెందుకు భయం—అంటే చెప్పలేనుగానీ, అవి బోల్తా కొట్టకుండా, వయ్యారి మితారి చిరునవ్వులా చకచకా తేలుతూ పోతూంటే మాత్రం నాకెంతో సరదా. మరి అవి బోల్తాపడితే నా సరదాకి భంగంకదా! అంచేత, అవన్నీ భూలోకపు నక్షత్రాల్లా మిలమిలా మెరుస్తూ, ప్రియురాలి చురుకుచూపుల్లా దూసుకుపోతుండాల్నే నా కోర్కె.

ఓఢ్ర దేశంలో భక్తిజాస్తి. దాన్ని మూఢభక్తి అన్నాకూడా తప్పులేదు. కానీ ప్రజలు చాలా మంచివారు. వారిలో కల్మషం పాలు ఇంకా తక్కువగానే ఉందనక తప్పదు. యుగాలుమారినా వారి ఆచారాలు, సాంప్రదాయాలుమాత్రం, ఏమాత్రం మారలేదు.

శ్రీనాథుడన్నట్లు 'మన్మథుని కొంప ఒక చెంప కానుపింప—చీరకట్టినది ఆచిగురుబోడి'—గానే, ఇక్కడ వనితలంతా చీర సింగారిస్తారు. జాకెట్టువేసుకోడం లేర్. ఆడవాళ్ళంతా, ఆరోగ్యంగా బలిష్ఠమైన శరీరంతో—నువ్వా-నేనా అన్నట్లుగా వుంటారు. అందం సంగతంటే—అది వేరే సంగతి. కార్తీక పౌర్ణమి చాలాపట్టుగా చేస్తారు. మరి ఆదేశంలో వుండే మేమూ, ఆ సాంప్రదాయం ప్రకారం ఋషికుల్యలో స్నానానికి బయలుదేరాం.

తడిచీర మార్చి, అంతమంది జనంలోనూ పొడిచీర, ఆగట్టునే కట్టుకోవడం యిక్కడ ఓ ప్రజ్ఞ. చూడాల్సిన సీనే. అది బాగా అభ్యాసమనుకుంటాను.

ఋషికుల్యానది అంతా, అశేష జనసమూహంతో, సూర్యోదయాత్పూర్వం నిండిపోయింది.

పటాకీలు పేల్చేవారు; తెప్పోత్సవంచేసేవారు; ఆడవాళ్ళు చీరలు మార్చుకుంటూంటే ఆతృతగా, ఎందుకోసమో, ఆ మసక వెలుతురులో, బేటరీలైట్లలాంటి కళ్ళతో చూసేవాళ్లు; తెప్పల్లోవుండే పైసలకోసం పోటీగా నీళ్ళలో దూకేవాళ్ళు — వాతావరణం మహాకోలాహలంగా వుంది. ఎవరిగొడవల్లో వాళ్ళున్నారు.

మా స్నానమూ అయింది. సూర్యుడింకా నిద్దర లేవనట్లుంది. చలిగదా! ఛాయాదేవి బిగికౌగిలి సడలించలేదు కాబోలు! ఎంత ఎంత దేవుడైనా, భార్యాదాసుడే మరి !!

ఇంతలో ఏదో ఆర్తనాదం వినిపించింది. రోదనలతో వాతావరణం నిండిపోయింది. ఐనా చుట్టుపట్ల పెద్దమార్పు ఏమీ లేదు.

మాకు కొన్నిగజాల దూరంలో ఓ ఇరవైయేళ్ళ పడుచుపిల్లను—కట్టెమీంచి దించారు వాహకులు. వెంట ఓ పాతికమంది దాకా

వున్నారు. దించుతుంటేనూ, చితిమీద వుంచుతూంటేనూ; వెంట నంటివున్న వారి రోదన హృదయవిదారకంగా వుంది.

ప్రశాంతంగా ఈలోకపు రాగ ద్వేషాలకు; కుళ్లు వాతావరణానికి, అసూయా-అన్యాయాలకు, కష్టసుఖాలకూ అతీతంగా, తామర రేకుల వంటి విశాలమైన కనురెప్పలు మూసుకొని; బంగారు దేహచ్ఛాయతో, చిరునవ్వే సింగారంగా; మిసమిసలాడే ఆమె; మృతిచెందిందని వూహించుకునేందుకే కష్టంగా వుంది. అది నమ్మ వీలులేని ఒకనిజం. అబద్ధమనిపించే ఒక పరమసత్యం. సత్యం కఠోరమైనదన్న మాటే నిజమైతే—ఆమె చనిపోవడమూ ఒక కఠోర సత్యమే!


మంటలు మింటికెగసాయ్. ఆ వింతను చూడ్డానికి కొందరు వెనుదిరిగి చూస్తున్నారు. కొందరు 'ఛ! తప్పు చూడకూడదు! మైల పడతాం' అంటున్నారు. మరికొందరు కళ్ళు మూసుకొని, ఆ చితికిదూరంగా, 'మే మెప్పుడూ యిలాగే స్థిరంగా వుంటాం' అనే భ్రమతో తడిబట్టల్తో వడివడిగా తొలగిపోయారు. కొందరు 'పాపం!' అంటూ, ఋషికుల్యాలో 'శంభో! హరహర మహాదేవ!' అంటూ బుడుంగున మునిగారు. పుణ్యాలమూట గట్టిగ వొడినిండా కట్టుకుని, 'మాకు స్వర్గమే-' నను కుంటున్నారు కొందరు. 'చనిపోయాక' అని మాత్రం వారనుకోలేదు. వారిదృష్టిలో వారు చనిపోమనేదే వారి భావన.

ఆ నిండు ముత్తయిదువ, పసిడితునక, చంద్రుని మొలక, యౌవ్వన సామ్రాజ్యాన్ని కనీసం ఓ పక్కను చూడని ఆ లేలేత చిగురు కొమ్మ గాలిలో కొద్దిగా కలిసిపోతోంది. అలా పడుకోడం యిష్టంలేనప్పుడు, శాస్త్ర లేవడానికి ప్రయత్నిస్తూంటే, కటిక కాటికాపరి కర్రతో, ఆమె-ఆ పుత్తడిబొమ్మ కడుపుమీద బుర్ర మీద, కాలిపోయే కర్రతో బాద సాగేడు.

'ఇంత గొడవ జరుగుతూంది ఏమిటిచెప్మా' అని, ఛాయాదేవిని బలవంతంగా విడిపించుకుని, సూర్యుడు సప్తాశ్వరథాన్ని వదిలాడు.

ఋషికుల్య; ఇన్ని జరుగుతూన్నా 'ఇలాంటి వెన్ని సంవత్సరాల నుండి చూస్తున్నానో'— అనుకుంటూ గలగలా పోతోంది భర్తను చేరేందుకై.

కార్తీక దీపాలు వెలుగుతున్నై. ఆమె ఒక ఆరని కార్తీకదీపం—నా మదిలో!!


Manufacturing ¼ H.P. 20 H.P.,—3 Phase RPM Motors 960, 1450 & 2890 Monoblock set 2 H.P. to 20 H.P.3 Phase ½ HP. to 2 H,P

*Dealers in Madras City:*—UNITED AGENCIES
96, Arminian Street, Madras-1.
POPULAR ELECTRICALS,
329, Thambu Chetty St., Madras-1.
Sole Agents for Eastwhile Hyderabed & Maharashtra State, M/s. Vijai, Agencies 24, Market Road, Secundarabad-3.
*Agents for Cuddappah Dt:*—
M/S. V. S. REDDY & CO.,
4/192, Dr. Ayyaswami Pillai St.,
Cuddapah (A,P.)

(6వ. పేజీ తరువాయి)

ధైర్యం చేసి 'ఏమండీ...' అన్నాను.

ఇంతకుముందు నా కిటువంటి అనుభవం లేదు.

ఆమె కోపం విసుగా మావైపు చూసింది 'ఏం' అన్నట్లు.

'మీ...మీ జేబురుమాలు...' అన్నా.

ఆమె విషయం గ్రహించింది. పుచ్చుకొని 'థ్యాంక్సు' అంది. అంతే—ముందుకు సాగి పోయింది.

ఆ తర్వాత రాజునడిగాను ఆమె యెవరని. తెలీదన్నాడు. వాడా వూరువచ్చి రెండు నెల లయింది.

ఆరోజు అనుభవం నా హృదయం తొలి పుటల్లో మంచిస్థానం ఏర్పరచుకొంది. అప్ప టికి ఆమెపేరు సావిత్రని నాకు తెలీదు.

ఒకరోజు నేను ఆఫీసులోవుండగా నాకోసం ఎవరో వచ్చినట్లు ప్యూను చెప్పాడు. నేను వెళ్ళగా ఆయన నమస్కారం చేశాడు. నేను ప్రతినమస్కారం చేశాను.

ఆయనే పరిచయం చేసుకొన్నాడు.

'నాపేరు కృష్ణమూర్తి, స్వగ్రామం తుని, అక్కడే హోమియోపతి డాక్టరును...మీరు యిక్కడ వుద్యోగం చేస్తున్నట్లు తెలివచ్చా ను...' ఆయన ఆగాడు.

ఎందుకు? ఏమిటి? అని నేనడగలేదు. అంత వరకు చెప్పింది—మిగతావిషయాలు కూడా ఆయనే చెపుతాడు.

'నాకు యిద్దరు చెల్లెళ్ళున్నారు. పెద్దామె పి. యు. సి. ప్యాసయింది... రెండో ఆమ్మాయి స్కూలుఫైనలు చదువుతోంది...'

ఆయ నెందుకొచ్చారో నాకు అర్థమైంది.

'పెద్దామెకు రేపు మాఘంలో వివాహం చేద్దామనుకుంటున్నాను. మాది సంప్రదాయం గల కుటుంబం...'

ఆయన యింకా యేవేవో చెప్పుకుపోతు న్నాడు. అన్నీ వోపిగ్గా వింటున్నాను. వారికి మాకుగల చుట్టరికాలసంగతికూడా చెప్పాడు. చివరకు తేల్చిందేమిటంటే ఆమెను నాకివ్వా లని వుందని... పెళ్ళిచూపులకు రమ్మనీ...

నేను నాసమ్మతిని తెలియజేశాను. పైఆది వారం వస్తానని చెప్పాను. ఆయన ఆనందంతో వెళ్ళిపోయాడు. మా పెద్దల అనుమతి కూడా అయిన తరువాత రాజు, నేనూ కృష్ణమూర్తి గారింటికి వెళ్ళాం. ఆయన మమ్మల్ని ఎంతో ఆదరించాడు. ఇల్లు ఆయన స్వశక్తిపై కట్టిం చిందని చెప్పాడు. ఇల్లంతా చూపాడు. వీధిలో ఖాళీప్రదేశం చాలావుంది. అక్కడ రకరకాల పూలమొక్కలు అవీ వున్నాయి. చూడటాని కన్నీ యింపుగా వున్నాయి.

మమ్మల్నిద్దర్నీ మధ్యగదిలో కూచుండ బెట్టి పెళ్ళివారికి చూపే ఆదరణచూపుతున్నా రు. ఫలహారా లయిన తర్వాత పెళ్ళిచూపుల తతంగం ప్రారంభమయింది,

పెళ్ళికూతుర్ని తీసుకొచ్చారు.

ఆమెను చూసి—రాజు, నేను ఆశ్చర్య పోయాం.

నాకు వెనువెంటనే సినిమా హాలు...జేబు రుమాలు...థ్యాంక్సు...జ్ఞాపకం వచ్చాయి ఆమె సావిత్రి...

మమ్మల్ని గురించి అక్కడివాళ్ళేమనుకొంటున్నారో ఏమో... వాళ్ళముఖాలన్నీ చాటంతయ్యాయి.

ఆమెకు మేము జ్ఞాపకంవున్నామో లేదో! సంశయం తీరేదెట్లు?

నాకింక ఆమెతో ఏమి మాట్లాడాలో తెలియలేదు. ఆమెనుచూస్తూ అలావుండిపోయా. రాజు కూడా యేమీ మాట్లాడలేదు. కృష్ణమూర్తిగారే మధ్యమధ్య ఏవోకబుర్లు చెపుతున్నారు. సావిత్రిని గురించిన మంచిచెడ్డలు విపులీకరించి చెపుతున్నాడాయన నేనువింటున్నట్లు వున్నానేగాని నాలో అనేకం తీయని వూహాలు మెదులుతున్నాయి. వెళ్లే ముందు మరోసారి తృప్తిగా సావిత్రిని చూశాను.

ఆ తర్వాత తరచుగ సావిత్రిని తలచుకొంటూనే వున్నాను. ఆమె నా హృదయం స్థానం యేర్పరచుకొంది. నేను వక నిశ్చయానికొచ్చాను. అదే ఉత్తరం రూపంలో మా నాన్నగారికి వ్రాశాను.

అనుకొన్న దొకటి—అయినదొకటి అనాదిగా వస్తున్న ఆచారమే—నా పట్ల కూడా అదే అయింది

ఒకరోజున అనుకోకుండా సావిత్రి వద్ద నుంచి ఉత్తరం వచ్చింది. నా హృదయం ఆనందంతో దడదడలాడింది. చదవడం మొదలెట్టాను.

'...నమస్కారాలు.

మీరు నాతో వివాహానికి అంగీకరించినట్లు ఈరోజున ఉత్తరం వచ్చింది. ఇది సంతోషకరమైన వార్త మా అన్నయ్యకు... కాని—నాకు ఆనందాన్ని కలిగించనివిషయం. నానిర్ణయం తీసుకోకుండా నా వివాహాన్ని స్థిరపరిస్తే అది జరగదు. కారణం...ప్రతివారికీ కొన్ని కోరికలుంటాయి...కొన్ని స్వతంత్రభావాలుంటాయి... నేను మా బావను వివాహం చేసుకుందా మనుకొంటున్నాను. చిన్నతనంనుంచీ మేం సన్నిహితులం. మా ఉభయుల కోరిక అదే. అయితే కుటుంబ కలహాల మూలముగా మా అన్నయ్య పై సంబంధాలు వెతుకుతున్నా...

ఆడదాన్ని... ఈ విధంగా వ్రాసున్నానని మీరనుకోవద్దు. మీకీ వుత్తరం బాధ కలిగిస్తుందన్న మాట నిజం...అందుకే క్షమార్హురాలు

—సావిత్రి.'

నేను ఆరోజే మానాన్నగార్కి మరో ఉత్తరం వ్రాశాను బాధగా.


# కథాంజలి

[కథల మాస పత్రిక]

స్థాపితం 1938.

*

విడి ప్రతి ... 0-25 పై.

సంవత్సర చందా ... రూ. 4-00

(ప్రత్యేక సంచికలతో సహా)

అన్ని హిగ్గిన్ బాథమ్స్, స్వదేశమిత్రన్ బుక్ స్టాల్సులోనూ దొరకును.